10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 13 | శుక్రవారము : నెల్లూరు : 20—2—42 | సంచిక 8

## నెల్లూరులో తిరిగీ గలాటా

తే 13 ది శివరాత్రివాడు హిందువుల ఉత్సవాలకు లైసెన్సు యిస్తారనే వదంతి పొక్కింది. తిరుగా గలాటాజరిగిన యెడల లైసెన్సులు ఇవ్వరు అనే ఉద్దేశ్యంతో కాబోలు 11 తేది మధ్యాహ్నం రంగనాయకులపేటలో 3 గురు హిందువులను ముస్లిములు కొట్టడం జరిగింది. దానితో మళ్లీ గలాటా ప్రారంభమైందన్నమాట.

11 తేదిరాత్రి ఒక మహమ్మదీయుని హిందువులు పొడవడం, 12 తేది ఒక మహమ్మదీయుని హిందువులు కొట్టడం, 12 తేదిరాత్రి యిద్దరు హిందువులను మహమ్మదీయులు కత్తితో పొడవడం జరిగింది. ఇవి గతవారం సంగతులు.

ఇక ఈవారంలోనో:—13 తేది మహాశివరాత్రినాటి పగలు సంతపేటలో షేక్ కాశీషా అను ముస్లిం సైకిల్ మీద పోతుండగా హిందువులు పొడిచినారు. ఈసందర్భంలో బజారులో పటాల వర్తకంచేసే యం. రామస్వామిని అరెస్టుచేశారు.

14 తేదిరాత్రి 8 గం॥కు సంతపేట ట్రెయినింగు స్కూలువద్ద పేరూరు లక్ష్మీనరసింహాలు శెట్టి (చీటాటలో - అన్న) గారిని పొడమీద కత్తితో పొడిచిరి. ఈసందర్భంలో సయ్యద్ మొహిద్దీన్, షేక్ ఖాదరు అను యిద్దరు మహమ్మదీయులను అరెస్టు చేసిరి.

14 తేదిరాత్రే రాజాగారి కాలేజివద్ద యిరువురు ముస్లిములు రిక్షాలోఎక్కి ఆరిక్షావానిని పొడవబోగా రిక్షావాడు కేకవేయడం, ప్రక్కనున్న ఇరువురు రిజర్వుపోలీసులువచ్చి ఆమహమ్మదీయులను అరెస్టుచేయడం జరిగిందట.

14 తేది నెల్లూరుకు రెండుమైళ్లలో వుండు కొండాయపాళెంలో అబ్దుల్ రజాక్ సాహెబ్ కుప్పను తగులబెట్టిరి. షుమారు రు 80 లు నష్టం.

18 తేది పగలు 10 గం॥కు బాలిబీపాళ్ళెటులకు సమీపంలో రైలురోడ్డుకు తూర్పున వీదివాటు కొట్టివేసియుండిన కుప్పలు అయిదింటిని పెట్రోలుపోసి మహమ్మదీయులు తగులబెట్టిరి. [illegible]మియ్యా అనేఅతనుమాత్రం చిక్కాడు. [illegible] తక్కినవారందరు అరెస్టుచేశారు. తర్వాత [illegible]ని బెయిలు మీద విడుదల చేసిరి. తక్కిన [illegible] చెల్లారట. ఈ రెండుమియ్యాలకు ఈకుప్పల సమీపంలో అరటితోట భూమికూడా వుండట.

ఈ 5 కుప్పలు (1) మల్లావ్వరు శేషమ్మ (2) ఆనం చెంచమ్మ (3) పుచ్చకాయల రాఘవరెడ్డి, (4) పోతూరుఅబ్బయ్యరెడ్డి (5) బొమ్మా వెంకటసుబ్బారెడ్డిగార్లవి తలావకటి. ఇవి ఆర్పలేదు. రావణాసురుని కాష్టంమాదిరి ఇంకాకాల్తు నేయున్నవి. ఈ అన్నికుప్పల్లో గడ్డికాక, 5, 6, పుట్ల ధాన్యం నష్టమైంది. దీనితర్వాత ఏమీలేదు.

◆

ఇకివరకంటె యిప్పుడు ప్రజలలో కలిగిన మార్పేమిటంటే ఎక్కడైనా గలాటాజరిగిందంటే అంగళ్లుమూసేసి వెళ్లకుండా ఒక మూల గలాటా జరుగుతున్నా, మరొకమూల వారువీరు కలసి సంచరిస్తూనే, మామూలుకార్యక్రమం జరుపుకుంటూనే ఉన్నారు. మరొకవిశేష మేమిటంటే సంతపేట పేరూరు లక్ష్మీనృసింహాశెట్టిగారిని పొడిచినకేసులో మహమ్మదీయులే పొడిచినవారికేర్లను చెప్పి పట్టియిచ్చారు. ఇట్లే హిందువుల్లోకూడా అలాంటి పరిస్థితులు రాగలత్తు. అప్పుడు ఈలాంటి దుండగాలు జరక్కుండా నిల్చిపోతవి.

అసిస్టెంటు కలెక్టరు రావుసాహెబ్ గారు స్వతంగా ఎప్పటికప్పుడు శ్రద్ధగా పనిచేస్తున్నందున దుండగీండ్రకు కొంతభయం ఉంది.

### కేసులు - శిక్షలు

కొండ్లపూడి ఆదిశేషారెడ్డిగారు మాజీకలెక్టరు కరంతుల్లాగారిమీద పెట్టిన పిటీషన్ మద్రాసు సిటీ సివిల్ కోర్టులో 18 తేది విచారణకు రాబడింది. ఇరుపక్షవాదాలు జరిగినవి. తిరుగా మార్చి 19 కి వాయిదా.

◆

బక్కొడ్డుల ఖాషా, రొయ్యమాపాల మాచవోలు సుబ్బరామయ్య ఈయిరువురు అయ్యగారలు మియ్యాగారలు కలసి దాడివారిదిబ్బలో రాత్రిపూట లూటీచేస్తుండగా అరెస్టుచేసిన కేసువిచారించబడి 18 తేది బక్కొడ్డుల ఖాషాకు 1 సంవత్సరం, రొయ్యమాపాల సుబ్బరామయ్యకు 6 మాసాలు ప్రెసిడెన్సీ డిప్టీకలెక్టరుగారు శిక్షవిధించారు.

◆

స్పెషల్ మేజస్ట్రేటును రెండుమాసాలమాత్రం ప్రభుత్వం నియమించింది. ఆ పరిమితి తీరిపోయింది. సైతక్రిష్ణు లేకపోయినా జిల్లాకలెక్టరువారు కేసులు విచారించుటకు అనుమతినివ్వావచ్చును. కలెక్టరు అనుమతిఇచ్చుటకు అధికారంలేదు కాబట్టి కేసులు విచారించకూడదనే వకీళ్లు యింకా పట్టుదల చెబుతున్నారు.

## అవీ - ఇవీ

### సింగపూరుకు కొత్తపేరు:

అత్తగారింటికి పోయినతర్వాత పెండ్లికూతురుపేరు మార్చినట్టు జపానుచేతులలోకి పోతుండగనే సింగపూరుపేరు మార్చబడింది. కొత్తపేరు "షోనాన్" అంటే జపాన భాషలో "దక్షిణదిక్కున ప్రకాశమానమగు కేంద్రం" అని అర్థమట! ఈవాళాపి జపానుఅతిథి తీర్థమాకాడో కాడో కొన్నాళ్లు చూచినతర్వాతనా మార్పు కోరదగదా? "అత్తగారికి బుద్ధిమట్టు" అన్న సామెత వృథాపోతుందా?

◆

### తిరుగా ఉత్సవాలు

మా ప్రతినిధి 17 తేదిన జిల్లామేజిస్ట్రేటువారిని దర్శించి సంభాషించిన వివరం:—

ప్రశ్న: స్పెష్టిలీ రిపోర్టు అనంతరం హిందువుల ఉత్సవాల విషయంలో ఏమంటున్నారు?

జవాబు: 26 తేదిన నరఉత్సవం ఉంటుంది. అది మసీదులమీదుగా పొయ్యేదికాదు కానీ లైసెన్సుకు కావద్దకు అప్లికేషన్ వచ్చియున్నది.

ప్రశ్న: మసీదులముందు (డిక్రీప్రకారం) మేళతాళములతో ఉత్సవంజరిపే విషయములో యేమంటున్నారు?

జవాబు: రెండు దైనా ఉత్సవాలకు అప్లికేషన్లు పెట్టుకుంటే వానిని జరపడానికి నేను సిద్ధముగా ఉన్నాను. ఆవిషయం హిందూసభవారికికూడా నేను తెలియజేశాను

—

### గుర్తుతెలిపే బిళ్లలు:

ఇప్పుడు కాంబులయుద్ధం కాబట్టి పేరుకిన్నీ ఎక్కడ "ఫ్రాంసులో గుంటలో ఉడకమన్యంలలో ఎప్పుడో ఎక్కడో ఎవ్వరైయిను" అన్నట్లు రాత కలగవచ్చు. కాబట్టి ఆవ్యక్తియొక్క వివరం తెలుసుకోవడానికి ప్రభుత్వం ఒకయుక్తి జరిపింది. ఇందుకుగా ప్రభుత్వం 150 లక్షల లోహపుబిళ్లలు తయారుచేస్తున్నారు. ఒకబిళ్ళ క్రయం 0-1-0. దానిమీద వరుసనెంబరు మతాన్ని తెలిపే ఒక అక్షరముమాత్రంఉంటుంది. బిళ్లలు మనకు ఆఫీసులో టప్పుడు ఆ బిళ్ళలమీద నెంబరును మనవిలాసము వగైరాలు వ్రాసుకొంటారు. ఆ వివరాలు మన వద్ద ఒక కాపీ, ఆఫీసువారివద్ద ఒక కాపీ, సివిల్ సంరక్షణశాఖవారివద్ద ఒక కాపీ ఉంటుంది. ఆ బిళ్ల మనము మెడలో కట్టుకోవలెను. ఏదైనా యుద్ధప్రమాదంలో చనిపోయినప్పుడు ఆ వ్యక్తి మెడలోనున్న బిళ్లయొక్క నెంబరునుబట్టి ఆ వ్యక్తియొక్క పేరు వగైరాలు తెలుసుకోవడానికి వారి బంధువర్గమునకు తెలుపడానికి వీలుంటుంది. ఇదివరకు కాంగ్రెసువారు జైలుకు వెళ్లినప్పుడు మెడలో బిళ్ళలుండేవి. ఇప్పుడో రాజభక్తులకుకూడా ఈ బిళ్లలు అంటుకుంటున్నవి. కాలమహిమ!!

### శరత్ బోసుకు వెయ్యి:

రేనుగ వచ్చినా వెయ్యిరూపాయలు, బతికినా వెయ్యిరూపాయలన్నట్లు, పెద్దవారు ఇంట్లో ఉన్నా, జైల్లోఉన్నా నరుమానమేమో కొంత లోతే వస్తుంది. సుభాసుబాబుగారి అన్న శరత్ బాబును తిరుమనావల్లి జైల్లో డిటెన్యూగా ఉంచి వారికి అలవెన్సు నెలకు వెయ్యిరూపాయలు యివ్వడానికి ప్రభుత్వపు ఖజానా నిశ్చయించుకొన్నది.

### డం క్రైమేక్:

మనదేశంలో ఇంగ్లీషురావడంటే పెద్ద అవమానం. అందులోను ఆంధ్రులకు. అంతపెద్ద చైనా జాతీయవీరయోధుడు జంగ్ కైషేక్ కు యింగ్లీషు రాదు. ఆయన చైనాభాషలో మాట్లాడితే భార్య ఇంగ్లీషు తర్జుమాచేస్తుంది దుబాసి లక్ష్యున్నమాదిరి. అసలు ఆరేబియారాజాకు ఏ దేశభాషరాదనే సంగతి మాకు తెలుసో, తెలియదో? సమర్థత, అదృష్టముండాలి గాని చదువులు, డిగ్రీలు ఎందుకు పనికిరావు?

—

## "జమీన్ రైతు"కు ఆశీస్సులు

(బెంగుళూరునుండి)

ఇయం "జమీన్ రైతు" మహాభిధానా
సత్పత్రికా లోకహితే నియుక్తా
ఆచంద్రతారం ధరణీ తలేస్మిన్
దేశాభివృద్ధిం కురుతాత్ విశాలాం॥

శ్రీమాన్ వైద్యవిద్వాన్, ఆయుర్వేదరత్న
డి. యస్. నారాయణపండిత్,
అధ్యక్షులు
శ్రీరామ విద్యాపీఠం, బెంగుళూరు.

# 12-వ ఆంధ్రాయుర్వేద పరిషత్తు

ఈ 17, 18 తేదీలలో బెజవాడయందు జరిగిన ఆంధ్రాయుర్వేదపరిషత్తుకు అధ్యక్షత వహించిన శ్రీమాన్ ఆయుర్వేద భూషణ, ఏటూరు శ్రీనివాసాచార్యులవారి అధ్యక్షోపన్యాసమునుండి:-

రస్కిన్ కార్లైల్ మొదలగువారు యంత్రములు మానవజ్ఞానాభివృద్ధి కారణములనియు సర్వవిద్యలు, కళలు శాస్త్రములు పరిశోధనీయములై క్రొత్త క్రొత్త వింతలను జనింపజేయుటకు హేతుభూతములగుననియు చెప్పియున్నారు. యుద్ధప్రారంభమున కొన్ని సంవత్సరములనుండియు యుద్ధోపయుక్తములగు వివిధ పరికరములు సిద్ధము గావింపబడినవి. వైరులకు గోచరముకాని క్రొత్త సాధనములను సిద్ధము చేయవలెనను భావము శాస్త్రజ్ఞులకు కలిగెను. పరిశోధనములవలన విచిత్రములగు విమానములు, బాంబులు, ప్యారిచూట్లు, టార్పిడోలు, గ్యాసులు, సబ్ మెరైనులు, విమాన నావలు మొదలగు నిర్మూలనపరికరములను సిద్ధము చేయించిన దీయుద్ధమే. యుద్ధవిమానములను తలచిన చోటనుండి ప్రయోగించుటకు ఉపయోగపడునట్టి రేడియో యంత్రములను యుద్ధసాధ్యములను ఛాయాపటములను అత్యల్పకాలమున దీయు యంత్రములను సృజించినదీయుద్ధమే. యుద్ధములందు స్థలాంతరములందుండు సైన్యమునకు వాతావరణ జలావరణ సంబంధ దోషములచే జనించు వ్యాధులకు అస్త్రములచే కలుగు గాయములకు ఔషధములను శస్త్రచికిత్సలను ప్రయోగింపజేసిన దీయుద్ధమే. విదేశవస్తువులు మందులు రావని ఇండియాలోని మూలికలను "బజారు మెడిసిన్" అను పేరున ఆంగ్లవైద్య నిఘంటువులలో చేర్పించినట్టి యుద్ధమే...ఆంధ్రరాష్ట్రమున సర్వాంగ పరిపూర్ణమగు ఆయుర్వేద కళాశాలను అనురాలయమును స్థాపించి కర్తృత్వసారమును పరిస్ఫుటముగా మును జిల్లాల్ప్రతి ముఖ్య పట్టణమందును శాఖా కళాశాలలతోడ వైద్య చికిత్సాలయములను ఆరోగ్యభవనములను నిర్మించుటకు మనము ప్రయత్నించవలెను. మన వైద్యము సాంకర్యము కొంద సందునకు కాపాడవలయునని ప్రాచీన చికిత్సా విధానములను పథ్యాహారాది సేవనములను స్వయముగా వైద్యులు రోగులకొసంగి వారిని అలవాటుపరచుటయేకాక వారివారి గృహములయందు వారు స్వయముగా పరిశోధనలు చేసినప్పుడే మధ్యకాలమున వచ్చిన అధునిక విజ్ఞానాధికార వ్యామోహము నశించి ప్రాచీనాచార విజ్ఞానము వ్యాపించును....మన రాష్ట్రమునందు సర్వాంగసుందరమైన ఆయుర్వేద కళాశాలను స్థాపించినపుడు మన వైద్యులకు "శాస్త్రం జ్యోతిః ప్రకాశార్థం దర్శనం బుద్ధిరాత్మనః తాభ్యాం భిషక్ సుయుక్తాభ్యాం చికిత్సన్నాపరాధ్యతి" అను కీర్తి కలుగును....ఆయుర్వేదమునందు ప్రవేశములేనివారు (ఆయుర్వేదమును) పరిశీలింపజాలరు కాబట్టి ఆయుర్వేద వైద్యులకు తగిన జీతములనిచ్చి వైద్యశాలలను వారి కధీనము చేయునట్లు మనసంఘము గవర్నమెంటును వేడుకొనవలెను. మరి ప్రతి జిల్లాయందును జిల్లా డాక్టరు అధీనములోనుండు గవర్నమెంటు హాస్పిటలులో ఒక ఆయుర్వేద వైద్యశాలను స్థాపించి అచ్చట ఆయుర్వేద వైద్యులు గౌరవవైద్యులుగా గాని, గౌరవ వేతనముమీద గాని, ఉచిత వేతనము పుచ్చుకొనిగాని పనిచేయునట్లు గవర్నమెంటువారిచే అంగీకరింపజేయవలయును.

---





N. B. Exhibitors in Andhra Districts, Ceded Districts and Nizam's Dominions will please correspond with our Sub-Distributors, CHAMRIA TALKIE DISTRIBUTORS, Madras, Bezwada and Secunderabad.




## నెల్లూరు ముచ్చట్లు

(4-వ పేజి తరువాయి)

లేదన్నట్లు ఈ యంతఃపుర ప్రణయ కలహాలలో కూడ అవ్యవహారులు చొరవలేదు.!

కాని ఈగ్రణయ కలహవ్యాధి అప్పుడప్పుడు తలెత్తుతూ వున్నది. ఏదో ఉపద్రవం వచ్చినప్పుడు డాక్టరు బల్లన్న, డాక్టరు శీతన్న, డాక్టరు తిక్కారం రామయ్యవంటివారు ఒకమాత్రయివ్వడం, అది తాత్కాలికంగా ఉపశమనం కావడం, మళ్లీ వ్యాధి తిరగబెట్టడం జరుగుతున్నది. కావున నాసలహా యేమిటంటే: తిక్కారం రామయ్య లాంటి పెద్దడాక్టరు ఒకపూట బుచ్చిలోనిలబడి ఈవ్యాధియొక్క పూర్వోత్తరాలు విచారించి పుట్టుజడ పార్యేట్లు మందివ్వకపోతే మంచి ఆరునుదినాల్లో ఈవ్యాధి ఉపద్రవం తెస్తుంది.

మరొకమాటగూడా:- పక్కతోటలోబంతి పువ్వులమీద సంచరించే తూనిగలు, ఈతోటలోని గులాబీమకరందాన్ని తెగత్రావే తుమ్మెదల నోట దుమ్ముబడాలని నిరంతరం అభిలాషించే యారోజులలో ఈగులాబీ ఉద్యానవన సంరక్షణలో ప్రమత్తులు కాగూడదనీగూడ తోటకాపరులను హెచ్చరిస్తున్నాం.

### కాంగ్రెసుమీటింగు

జిల్లాకాంగ్రెసు సమావేశం 17 తేది జరిగింది. మరియన్న, బజాజ్ గార్లకు సానుభూతి తీర్మానం చేశారు. జనరల్ బాడీలో ఆక్కువుండే 24 మందిని భర్తీ చేశారు. నిర్మాణకార్యక్రమం కాకితంమీద తీర్మానించారు యుద్ధోపద్రవ దినాల్లో శాంతిదళ ఏర్పాట్లు చేయుటనుగూర్చి తీవ్రంగా ఆలోచించి గోపాలురెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి, రాఘవయ్య మున్నగువార్ని ఒక సంఘముగా చేశారు. వీరు జిల్లాలో సంచరించి శాంతిదళముల యేర్పాట్లుచేతురు. ఈ యేర్పాటుచేయుటకు గోపాలురెడ్డి, రాఘవయ్య, ఎ. సి. రెడ్డి, నారాయణరావుగారలు 21 వ నాయుడుపేటలోను, 22 తేది సూలూరుపేటలోను సంచరింతురు.

28 తేది సాయంత్రం కందుకూరులో సభ జరుగును. శ్రీ గోపాలురెడ్డిగారు ఉపన్యసింపుదురు. శాంతిదళ ఏర్పాట్లుజరుగును. శ్రీ గోపాలురెడ్డిగారు కందుకూరు, కనిగిరి, దర్శి, పొదిలిలో గూడా పెరుమాళ్ల నాయుడుగారు ఏర్పరచు కార్యక్రమం ప్రకారం సంచరింతురు.

### ప్రతాపరుద్రీయం

యుద్ధఫండు నిమిత్తం నెల్లూరులో మార్చి 7 తేది ప్రతాపరుద్రీయ నాటకమును, బళ్లారి రాఘవాచారిగారు యుగంధర మంత్రిపాత్ర ధరిస్తారనీ (పిచ్చివానివేషం మరొకరనీ) తెలుస్తున్నది.

### రంగడి గరుడసేవ

చిత్రగుంటలో 28 తేది, నెల్లూరులో 1 తేది గరుడసేవ.

### వావిళ్లజబ్బు

వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు చతుర్మాసం తో జబ్బుగావున్నారు. కొంచెం నెమ్మది. ఆంధ్ర వాఙ్మయం వుంటేనే వావిళ్లపేరు శాశ్వతం గదా! త్వరలో ఆరోగ్యవంతులగుదురు గాక.

### పరామర్శ

క. యస్. కేసరి (లోధ్ర కుటీరాధిపతి) గారి ధర్మపత్ని చనిపోయినట్లు వార్త. శరీరం కేసరిగారికి మా విచారాన్నిలు.

### జమీన్ రైతు కేసు

మానవష్టపు దావా 1 తేది చార్జిచేసిరి. ఫర్దర్ క్రాసుకు 28 తేది కావలిలో వాయిదా.

### యల్లయపాళెం దోపిడికేసు

పై కేసు మార్చి 18 తేదిన నెల్లూరు జిల్లా సెషన్ కోర్టులో విచారించబడనున్నది. ముద్దాయిల పక్షాన గ్రాంటు వస్తారంటున్నారు.

### హిందూసభకు విరాళం

ఒంగోలు వైశ్యయువజన సంఘంవారు హిందూ మహాసభాధ్యక్షునికి రు 116 లు సమర్పించిరి.

## సూలూరుపేట సభ

రాజకీయసభ 22 మధ్యాహ్నం జరుగును. రాఘవయ్య, ఎ. సి. రెడ్డి, దుర్గాబాయమ్మ, గోపాలురెడ్డిగార్లు వస్తారు.

## సుమతి

దేవతలనేవే వుంటే, అవి ప్రతికిన జీవముల రక్తాన్ని బలిగా కోరేంత తెలివితక్కువగా వుండవు. అయితే హిందూ దేశంలో అర్చకవర్గంలోని వారు కొందరు జీవహింసవల్లనే యీ దేవతలు తృప్తి పడుతారని నమ్ముతున్నారు. బుద్ధునివంటి ప్రవక్తలు అప్పుడప్పుడూ యీ దేశంలో జన్మించి యీ మహాఘోరాన్ని ఖండిస్తూ, హిందూధర్మమునొక్క కీర్తిని ఉద్ధరించారు.

అట్టి ప్రవక్తల శ్రేణిలో 'సుమతి' ఒకటి శ్రీ క. నాగభూషణం, జి. ఆర్. రావుగార్ల డైరెక్షనులో జమీన్‌దారి స్టూడియోలలో యీ సుమతి తయారవుచూవుంది. త్వరలోనే ఆంధ్ర రంగంలోకి వస్తుంది.

వి. వి. రావు,
పబ్లిసిటీ ఆఫీసరు.

## ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వైస్ ఛాన్సలర్ పదవికి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు పోటీచెయ్యరని రూఢివార్త.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 242/39.

(1) ములుమూడి వెంకటశేషయ్య (2) ఆ సుబ్బరామయ్య (3) ఆ రాఘవయ్య (4) వేదవొమ్మ వీరరాఘవయ్య (5) వరుగుల చంద్రమౌళయ్య (6) అమరా సుబ్బయ్యశెట్టి (7) కొండ్లపూడి నారాయణస్వామిరెడ్డి (8) కలికి పిచ్చిరెడ్డి (9) ఆ ఆదెమరెడ్డి (10) చిట్టమూరు రాఘవరెడ్డి (11) రేటుకూరు మునిరెడ్డి (12) కొండ్లపూడి రాఘవరెడ్డి (13) దువ్వూరు పేరారెడ్డి (14) ఏనుగ పెంచలురెడ్డి (15) పొన్నలూరు శంకరరెడ్డి (16) కొండా వెంకురెడ్డి (17) మర్లకాళిరెడ్డి (18) ఆ వెంకటరెడ్డి (19) యారం నాగిరెడ్డి (20) తప్పరం సుబ్బయ్య (21) డబ్బుగుంట మునలయ్య (22) ఆ నరసింహం (23) ఆ పేరయ్య (24) గాడి నరసింహం (25) ఆ రామచంద్రయ్య (26) అందె ఆదినారాయణయ్య (27) మన్నేపల్లి లక్ష్మీనర్సయ్య- వాదులు.

V s.

(1) యిందూరు పట్టాభిరామిరెడ్డి (2) మధ్యరతి పర్వసంధరరావు (3) యినుపూరు సుబ్బరామిరెడ్డి (4) మాధవగిరి వెంకటసుబ్బులాచారి (5) ఆ లక్ష్మీనరసింహాచార్యులు (6) తొట్టెల జయరామయ్య (7) ములుమూడి వెంకటసుబ్బమ్మ (8) ఆ చెంచుసుబ్బయ్య:- ప్రతివాదులు.

శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారి మోహినీ వుత్సవమునను, తిమను ప్రతివాదులు కుర్చితో బంపులాగుదయున్నా, తాము సదరు వుత్సవము జర్పుకొను సందర్భంలో ప్రతివాద్లు ఆటంకము కల్గుచేయకుండులాగునయున్నా ఇంజక్షన్ ద్వారా పరిహారములు యిప్పించమని కోరుచూ వాదులు పైనెంబర్ను దావాచేసి, ములుమూడి గ్రామస్థుల తర్పున వ్యాజ్యముచేయుటకు పర్మిషన్ యిప్పించవలసినదిగా కోరి పిటీషన్ దాఖలు చేసుకొని వున్నారు. దానివిషయమై ఆక్షేపణలు గలవారు తే 25-2-42 దిన కోర్టువారి యెదుట హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకోవలెను.

నెల్లూరు 19-2-42 } ఆర్. వి. గోవిందరావు, వాదులవకీలు.

నమ్మకమైన

### నగల దుకాణం

నమ్మకమైన, గ్యారంటీగా యిచ్చుట, కొత్తరకాలు.

★ వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకట
సుబ్బారెడ్డి & సన్స్
చిన్నబజారు :: నెల్లూరు.



డాంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

7 రూపాయలకు

కథలు - కావ్యములు - కళలు

● నవలలు - నాటకములు ●

[illegible]

అన్నిగ్రంథములు ఆధునికములే!

నమ్మాళ్వార్స ● [illegible] ● మద్రాసు

పుస్తకములు 24

కాకర్ల కామాక్షయ్యగారి

### పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, వచ్చు, తిమ్మిర్లు మొ॥ త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యితరములు వినదగినందములో లేవు.

8 రోజులకు ఔషధముల సెట్టు రూ. 8-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.
నేటిక్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు
133 కాకర్లవారివీధి, నెల్లూరు.

# అశ్వము

పి. ఎ. కె. రాజా
అశ్వశాస్త్ర నిపుణులు.

గుఱ్ఱముమీద స్వారీచేయుటచే మంచికాంతి వంతుడును, దృఢకాయుడును, జఠరదీప్తి కలవాడునగును. దుర్మాంసముల బుట్టనివ్వదు. కఫరోగమును పోగొట్టి చమటను పుట్టించును. సంతోషమును చేయును. మనుజునకు కీర్తియును, లక్ష్మీప్రదమును, ఇచ్చునదియగు అశ్వమును సులక్షణములు గలదిగ చూచి గ్రహించవలయును. నలుబది యంగుళములు ముఖమునిడుపుగల గుఱ్ఱం బత్యుత్కృష్టమయినది. ముప్పదియైదు లేక ముప్పది ఆరు అంగుళములు ముఖముకల గుఱ్ఱముకూడా మంచిదియే. ముప్పదిరెండు అంగుళముల ముఖము కలది మధ్యమము, ఇరువదినిమిదికంటె, తక్కువ అంగుళములు కలది బహుహీనమైనది. శ్రీయఃపతి (సృష్టికర్త) గుఱ్ఱములకు ముఖప్రమాణము బట్టియే సర్వావయవములను కల్పించును. కావున ముఖముకొలతను ముఖ్యముగా గమనించవలయును. శిరస్సుమొదలు పుచ్ఛమూలమువరకు కొలచిన, ముఖమానముకంటె మూడురెట్లున్న మూడంగుళము లధికముగనుండును. మీసములేని ముఖముగలదై మనోహరము, గంభీరమగు నాశికయు, ఉన్నతమగు పొడవును మెడయు, ముఖమును, పొట్టిదియగు కుక్షియును, వంకనిలచి యుండు చెవులును శీఘ్రమగువేగము చురుకైన బుద్ధియు కలిగి రూపమందు హంస, మేఘములవోలె, లేదా చూచుటకు కాంతిగలదై, గంధమువర్ణమై, అతిక్రూరము అతిమృదువునుగాక విశేషబలము కలిగినదై యుండవలయును. ఎడమ కుడి భేదము చేరిన సుడులు రెండువిధములు. తిరుగనవి పూర్వాపరార్ధ భేదములచే రెండువిధములు. దీర్ఘమని, హ్రస్వమనియు, రెండువిధములు. మొగ, ఆడ, గుఱ్ఱములయొక్క దేహమున యెడమ, కుడి భేదమువలన చెప్పబడిన ఫలమును క్రమముగ నిచ్చును. అవి కుడిని యాడుగుర్రమునకును, మొగగుఱ్ఱమునకు యెడమను శుభాశుభ ఫలములనివ్వవు. అను సుడుల యొక్క ముఖములు క్రిందున, మీదున అడ్డముగా నుండిన ఫలభేదముగలిగి యుండును. శంఖము, చక్రము, గద, పద్మము, తీగె, తోరణము, ధనస్సు, పుష్పమాలవలెను, ఖడ్గము, మత్స్యము, శ్రీవత్సము, వలె సుడులున్న రెండుల శుభమును, సుఖము నొసంగును. యింటి యజమానుని, విశ్వ స్త్రదుని, ప్రతాపశాలున్నిచేయును. ముఖమునందును, ముక్కునందును, కంఠమందును శిరస్సునను మధ్యభాగమందు సుడులున్నగుర్రము ఉత్తమము. హృదయమున భుజ, శిర, గళముల, పిరుదులయందును, నాభియందును కుక్షియందును, పార్శ్వాగ్రములయందును సుడులుండిన మధ్యమమందురు. ఫాలమున రెండుసుడులున్న, శిరమున మూడుసుడులును బుట్టినగుర్రము యజమానుని యిల్లు ధ్వంసముచేయును. వెన్నుపూసయందు నొకసుడిగల గుర్రము మార్యాశ్వమందురు. యజమానుడు రాజుగాగాని, అనేకగుర్రముల పోషించును. ఫాలమున, కణతల, నక్షత్రముల చేత బలముగా సహానినిగా చేయుగ—ఫాలమునం దేగుర్రమునకు మూడుసుడులు అడ్డగాను, ఉత్తరముగా నుండునో యది త్రికూటసంజ్ఞకలదియై గుర్రముల వృద్ధిబొందించును. ఈ క్రమముగానే మూడు సుడులు కంఠమందు సమముగ నుండిన యాగుర్రము రాజగృహమందున శ్రేష్టమైనదై యుండును. యే గుర్రముయొక్క గండస్థలమున రెండేసి సుడులుండునో దానిని పోషించు ప్రభువు రాజ్యవృద్ధియు కీర్తియు పొందును. కపోలమందు సుడిగల ఎఱ్ఱట సుళ్లులేని గుర్రము యజమానుని, ధనప్రాప్తి కలిగించును. శుక్రి శెట్టి లాటు సుడిగలది శ్రీవమని సంజ్ఞ

కలిగి ప్రభుత్వమునకు సౌఖ్యమొసంగును. హృదయ వామభాగములయందలి సుడి క్రూరమైనది ధనక్షయ మొసంగును. వక్షస్థలములయొక్క రెండుభాగములను సమముగనుండు సుడులు యింద్రాక్షములను పేరుతో ప్రభువుకు రాజ్యవృద్ధి జేయును. కర్ణమూలమున స్తనమధ్యమున సమముగ రెండావర్తములుండిన యవి విజయములను పేరుతో యుద్ధకాలమందు ప్రభువునకు జయము నిచ్చును. భుజపార్శ్వములందు ఆవర్తములుండిన యవి పుణ్యలక్షణములనబడును. ముక్కు మధ్యను మూడుకాని, ఒకటికాని సుడులుండిన చక్రవర్తియను పేరిట నా గుర్రము భూమిని సంచరించుచూ, యజమానికి కీర్తి నిచ్చును. కంఠమందు శ్రేష్టమగు చక్కని సుడి బుట్టిన సర్వసుఖదాయకమగు చింతామణియని పిలువబడును. కంఠమునను, ఫాలమునను సవ్యముగనుండిన సుడులు శుక్లమను పేరు గలవై వృద్ధిని కీర్తిని గలిగించును. అవియే వక్రగతి కలవియై గనుపించిన, దాను జమ్ముటకాని, యజమానుని నశింపజేయుటగాని చేయును. ముఖము,పాదములును తెల్లగ నుండిన పంచకల్యాణియందురు. దీనికే హృదయము, భుజపార్శ్వములు, పుచ్ఛము తెలుపైన యష్టమంగళ మందురు. చిత్రవర్ణము పచ్చని, నల్లని కర్ణములు కలది లైనను అంతటను పల్కారంగు కలదియైనను, యా గుర్రము శ్రేష్టము. అంగులో అంతట తెల్లని వర్ణముకల గుర్రము పవిత్రమగునది. పూజ్యమగు నది యగును. వైడూర్యము వంటి నేత్రములు కలదియై యున్న గుర్రము జయమంగళమనబడును. నల్లపాదములు కలిగి ఒకపాదము తెలుపైనను గుర్రము నింద్యము. పసుపుపై రోమము తెలుపగునదియు. గాడిదరంగు కలదియును, నింద్యము. తాలువులు, జిహ్వాయు, ఓష్టము, నల్లనై యుండినను, శరీరమంతయు నల్లనిదై తోకమాత్రం తెల్లగనుండినను నిందితము. పాదమున్నతముగ నెత్తియుంచబడిన గమనముకలదియై మదగజము, వ్యాఘ్రము, మయూరము, హంస, తిత్తిరిపక్షి, పావురముకీతి గమనమును, ఎద్దు, కోతి వంటి గమనమును కలిగినది శ్రేష్టము. గుర్రము బాగుగా మేసి తిరము నీరును అపేక్షించక, బాగుగా నిద్రించుచుండు గుర్రము శ్రేష్టము.

గుర్రము నునుపైన వర్ణము, బలాధికమును, శ్రేష్ట గమనమును, కూర్పుచేష్టలు చేయునిదై, జనులకు ఇంపుకలిగించు రూపముకలదైన, సుడులు దూషితమైనను పూజనీయము.

గుర్రము విశేషసవారీచేతను క్షీణించును. రోగముల నొందును. సవారీలేకుండిన మందమై యంగము చెడిపోవును. అతిపోషణచే రోగియగును, గాన మితముగ పోషింపవలెను. శిక్షకుని నేర్పు కొలది సుగమన, దుర్గమనములు కలిగియుండును. జానువులక్రిందగు పాదాగ్రమును మాత్రము చలించుచూ మరి ఏ యవయవములు చలించకుండ స్థిరముగ, దివ్యశరీరము కలవాడై కూర్చుండి శ్రమవలె సమముగ రాగులబట్టి తగినకాలముల యందు దూరాలు ప్రదేశములందు తీక్ష్ణముకాకుండ కొరడాదెబ్బలచే శిక్షింపవలెను. అలసిన కత్తును లందున, తొట్రుపడిన పార్శ్వములందున, భయపడిన కర్ణాంతమునందు, మార్గము తప్పించి పడపు నప్పుడు మెడయందు, క్రోధయుక్తమయిన బాహుమధ్యమున, భ్రాంతచిత్తముకలదైన యుదరమున మూధులచే కొట్టందెను నితరస్థానములందున గొట్టకూడదు. గుర్రము ముప్పదిరెండు సంవత్సరములు బ్రతుకును. ఎడమ పాదములచే భూమిని గున్నుచు నరచిన గుర్రము దానియజమానుని నాశనమొనర్చును.

——

వస్తున్నది!!



1 సం॥ నుంచి ఎదురు జూస్తున్న వాహినివారి చిత్రరాజం

వస్తున్నది!!!

కుమారీ, నాగయ్యా నటించిన

# దేవత

వస్తున్నది!!!:

డైరెక్టర్:
బి. యన్. రెడ్డి



★

నెల్లూరు

వినాయకహాలులో

పాత్రధారులు

| | |
|---|---|
| నాగయ్య | కుమారీ |
| లింగమూర్తి | సూర్యకుమారీ |
| నారాయణరావు | రాజరత్నం |
| సుబ్బారావు | పార్వతీబాయి |
| గౌరీపతిశాస్త్రి | శేషమాంబ |
| రెండుచింతల | మున్నగువారు. |



ఇండియా గవర్నమెంటులో నం 50 క్రింద రిజిష్టరు కాబడినది.

# సునాయాస పజిల్సు

రిజిష్టర్డు

రాజమండ్రి.

నెం 7 రు.

ఆంధ్రదేశమునందు మొట్టమొదట తెలుగుభాషలో ప్రారంభించిన పజిల్సు!

## గెలవండి! మొత్తం రు 62,100 లను, చేయుండి ప్రయత్నం నేడే!!

**1, 2, 3** తరగతులలో గెలవండి:– రు **2,100** లను, కూపన్లను పూరించి!!

ప్రత్యేక బహుమానాలు షరా ప్రకారం రు **60,000** లను, గ్యారంటీగా ఇవ్వబడును.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ది 25—3—1942 తేదీలోగా పాత మెంబర్లు | రు 60 | క్రొత్త మెంబర్లు | రు 65 | చొప్పున పంపుకొనువారికి | రు 100 | చొప్పున | 100 | మందికి | రు 10,000 లున్నూ |
| ,, | ,, | 30 | ,, | 35 | ,, | 50 | ,, 100 | ,, | 5,000 లున్నూ, |
| ,, | ,, | 15 | ,, | 20 | ,, | 25 | ,, 100 | ,, | 2,500 లున్నూ, |
| ది 25—3—1942 తేదీ పైబడి | ,, | 60 | ,, | 60 | ,, | 90 | ,, 300 | ,, | 27,000 లున్నూ, |
| ,, | ,, | 30 | ,, | 35 | ,, | 45 | ,, 300 | ,, | 13,500 లున్నూ, |
| ,, | ,, | 15 | ,, | 28 | ,, | 22-8-0 | 13 | ,, | 1,200 లున్నూ, |

గ్యారంటీగా 8—4—42 తేదీ నుండి పంపబడును.

పంపు రుసుములో రు 5 లను మెంబరుషిప్పునకు మినహాయించుకొనబడును. పాత మెంబర్లు రు 5 లను పంపనవసరము లేదు. మీదరకాస్తులను, రుసుమును ప్రత్యేక బహుమానాల కొరకు 25-3-42 తేదీలోగా పంపుకొని రు 60 లకు రు 40 లాభమున్నూ, రు 30 లకు రు 20 లాభమున్నూ రు 25 లకు రు 10 లు లాభమును పొందుటకు వీలగునుమునుపంపి మావద్ద మీ పేరునమోదు చేయించుకొని పొందిన తేదీనుండి 60 రోజుల లోపల గ్యారంటీగా సదరు లాభమును పొందవచ్చును. 25-3-42 తేదికి పైబడి పంపుకొనువారికి పైచెప్పబడిన లాభములలో సగమే వచ్చునని తెలుసుకొనవలెను.

ఈ సంస్థకు వ్యాయపరిశీలకులు 25 మంది డైరెక్టర్లున్నారు. అందులో కొందరు గవర్నమెంటు ఆఫీసర్లు, లక్షాధికారులు, భూస్వాములు, గొప్ప వ్యాపారస్థులున్నారు. కాబట్టి ఇందు పాల్గొను వారికేవిధమైన భయములేదని తెలుసుకొనవలెను. డైరెక్టరు కాగోరువారు రు 50 రుసుమును 10 మెంబరుషిప్పుల నిమిత్తం పంపవలెను. ఇంకను 5 ఖాళీలున్నవి. కర్నూలు, అనంతపురం, బళ్లారి, విశాఖపట్నం, నైజాము జిల్లాలవారు డైరెక్టర్లు కాగోరినారు.

## ముగింపు తేదీ:-5—3—42 ఫలితముల తేదీ:-14—3—42 ఈ బహుమానములను:- 8—4—42 తేదీనుండి పంచబడును.

కూపను 1కి రుసుము రు 0-8-0, 3 కూపన్లు 0-8-0, 7 కూపన్లను 1-0-0 కి తక్కువరుసుమును పంపుకొనువారికి గ్యారంటీగా ఇవ్వబడును గాని ప్రత్యేకబహుమానాలకు రుసుమును 60,30,15 చొప్పున పంపుకొనువారికి 96 కూపన్లు పంపబడును. వాటిని పూరించువారికిగెలుపునుబట్టి తరగతి ఒక్కొంటికి ఒక్కొక్క ప్రైజు చొప్పున గెలుపుబహుమానాల మొత్తం రు 2100 లో ఇవ్వబడును. ఇతరులు ఎన్ని బహుమానాలు గెలుస్తే అన్ని బహుమానాలు ఇవ్వబడును.

(శ్రీ సొల్యూషను 3 గ్గురు విద్యాధికులచేత 9-3-42 తేదీన తయారు చేయించబడును.)

☞ ఇందు పాల్గొనువారు ఇందుగల షరాను గమనించి ఒప్పుకొని పాల్గొనవలెను.

కూపను పూరించవలసిన పదములివియే,

శ్రీ సొల్యూషనుకు సరిపోవుకూపను జవాబులకు మొదటిప్రైజు రు **1000**

ఒక పదము తప్పినచో రెండవ ప్రైజు రు **700**

రెండు పదములు తప్పినచో మూడవ ప్రైజు రు **400**

(కూపను)

| | | | | |
|---|---|---|---|---|
| 1 | నా | | మ | ■ |
| 2 | గే | | మ | ■ |
| 3 | శ్వ | సు | | |
| 4 | ర | | డు | ■ |
| 5 | రా | | | ము |
| 6 | య | | మ | ■ |

ఆధారములు=అన్నీ అడ్డమే!

| | | | |
|---|---|---|---|
| 3 అక్షరయులు | (1) శ్రీ దేశోద్ధారక, కాశీనాథుని నాగేశ్వర రావుపంతులు గారికి ఎల్లప్పుడును "ఇది" యుండెడిది. | నామము=నుదుటబెట్టుకొను బొట్టు. నాయము=నీతి. | |
| 3 ,, | (2) పిల్లలకు "దీని" యందు మేలుకలుగును. | గేయము=పాట. గేహము=ఇల్లు. | |
| 4 ,, | (3) "—"యందు గృహములలోని కోడళ్లకు కొంత సౌఖ్యముండును. | శ్వశురుండు=మామ. శ్వశురులు=అత్తమామలు. | |
| 3 ,, | (4) స్త్రీకి "యీతని"యందు ప్రేమఎక్కువ. | రమణుడు=కొడుకు. రమణుడు=మగడు. | |
| 4 ,, | (5) శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు చేసిన దేశసేవను విని వంతనే ప్రజలహృదయము "లిట్లుండును" | రక్షకుడు=వలపుకొన్న వాడు. రాజితము=ప్రకాశముగ. రామణీయము=సంతోషముగ. | |
| 3 ,, | (6) ఆంధ్రపత్రిక విఖ్యాతి శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి యొక్క "దీని" వలన కలిగెను. | యత్నము=పాటు. యశము=కీర్తి. | |

(శబ్దార్థచంద్రికలోనివి)

షరా నింబధనలు:- (1) పంపే రుసుమును చెక్కులద్వారా పంపరాదు. (2) క్రాసుచేయని పోస్టలు ఆర్డరు, లేక మనియార్డరు రశీదుతో పంపవలెను. (3) జవాబులను కోరువారు 0-1-3 స్టాంపును పంపనిదే ఎవరికిని జవాబులివ్వబడవు. (4) ఫలితములు తీస్సుగోరువారు 0-0-9 స్టాంపును కూపన్లతో పంపవలెను. లేనియెడల ఫలితములివ్వ పంపబడదు. (5) ముగింపుతేదీ, ఫలితముల తేదీ, ప్రైజులు నిచ్చుతేదీ, మెంబర్లుగాని, డైరెక్టర్లుగాని, 4గురు పొడిగించవలెనని కోరినయెడల పొడిగించబడును. (6) ఏ ప్రైజులలో నైనను మార్పులుండవు. (7) ఈసంస్థయందుగల అన్ని విషయములలోను, పజిలునందుగల అన్ని విషయములలోనుకు మీరును, బోనసు, మెరిట్ బహుమానములనుఇచ్చుటలోను ప్రొప్రైటర్ల తీర్పునకుఅభ్యర్థులందరు బాధ్యులు. (8) పూరించినకూపన్లు యీ సంస్థ ఆఫీసునకు సకాలములో చేరనియెడల అందుకు మేము బాధ్యులముకాము. (9) యీసంస్థకుసంబంధించిన ఏ తగాయిదాఅయినను రాజమండ్రి మా ఆఫీసునందే తీర్చుకొనవలయును. (10) కూపన్లను పూరించడములో దిద్దుళ్లు, తుడుపులుండగూడదు. అట్టివి అంగీకరించబడవు. (11) లాభములనుపొందు అభ్యర్థులతో తగాయిదాలను పడగూడదు. అట్టిరో లాభమివ్వబడవు. (12) మాస్టర్ పరీక్షకు రు 1-0-0 రుసుమును పంపవలెను. లేనిచో మాస్టర్ పరీక్ష చేయబడదు. పరీక్షచే పొరపాటైనయెడల ఆ రూపాయి వాపసుపంపబడును. (13) మెంబరైన ప్రతివారు మెంబరుషిప్పు 1 కి రు 1-0-0 చొప్పున ప్రతిపజిలునకు పంపవలెను. లేనిచో మెంబరుషిప్పు రద్దుచేయబడును. (14) యీనిబంధనలకు లోబడినవారే యిందు పాల్గొనవలెను.

గమనిక: 5 వ పజిలు బహుమానాలు 18-3-42 తేదీనుండి పంపబడును. 6 వ పజిలు బహుమానాలు 28-3-42 తేదీనుండి పంపబడును. 7 వ పజిలు బహుమానాలు తే 8-4-42 నుండి పంపబడును.

కావలెను:- మాకు ప్రతిఊర ఏజంట్లు కావలయును. రు 100 కి రు 10 కమీషనుయివ్వబడును. అట్టివారు రు 5 రుసుమునుపంపి ముందు మెంబరుకావలెను. తర్వాత ఏజంటుగా చేర్చుకొనబడును.

### సర్టిఫికేట్లును పొందిన మెంబర్లకు సలహా.

ఈ ప్రకటనను చూచినవెంటనే మీరు ప్రత్యేక బహుమానాలకు రుసుము పంపుకొనిరియెడల తత్క్షణం పంపుకొనుటకై లేనియెడల సర్టిఫికేట్లు 1 కి 1-0-0 చొప్పున రుసుమును 28-3-42 తేదీలోగా పంపవలెను. లేనియెడల మీ మెంబరు షిప్పులు రద్దుచేయబడును.

ప్రొప్రైటర్సు:—సునాయాసపజిల్సు (రిజిష్టర్డు) రాజమండ్రి.




Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore